# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 297 | వరంగల్ | బుధవారం, 02 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02




పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి 2

## బీఆర్ఎస్ నిరసనలు ఎందుకో..

# ప్రజలకు చెప్పాలి

### స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**పాలకుర్తి వాణి, చిల్పూర్ :** చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించిన చిల్పూర్ మండల, గ్రామ, అనుబంధ కమిటీల పరిచయ కార్యక్రమం, మండల విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలనే తపనతో 75ఏళ్ల వయసులోనూ ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పని చేస్తున్నానని తెలిపారు. ఏ ఎన్నికలు వచ్చినా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ఏకైక ఎజెండాగా మనమందరం కలిసి కాంగ్రెస్ పార్టీని కింది స్థాయినుండి బలపర్చాలని పిలుపునిచ్చారు. ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పని గట్టు కొని విష ప్రచారాలు చేస్తున్నాయని బిఆర్ఎస్, బీజేపీల దాడిని తిప్పి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు.బిఆర్ఎస్ ఎందుకు నిరసనలు చేస్తుందో ప్రజలకు చెప్పాలని అన్నారు. కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ పై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు చిర్ర నాగరాజు, జిల్లా కమిటీ కార్యదర్శి గడ్డమీది సురేష్, సీనియర్ నాయకులు బాలరాజు, సర్పంచులు కొత్తగా ఎన్నికన మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, సమన్వయ కమిటీ సభ్యులు, బీఎల్ఏలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






# శ్రీ రేణుక ఎల్లమ్మకు పుష్పాలతో అలంకరణ

**పాలకుర్తి వాణి, జనగామ :** శ్రావణ మాసం మూడవ మంగళవారం సందర్భంగా జనగామ పట్టణంలోని 3వ వార్డు బాలాజీనగర్‌లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి వివిధ రకాల సువాసనభరితమైన పుష్పాలతో విశేష పుష్పాలంకరణను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం పోసి బోనం సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజారి మారుపాక శ్యాం ప్రసాద్ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.పుష్పాలు పవిత్రతకు, సౌందర్యానికి, భక్తికి ప్రతీకలుగా భావిస్తారని, అమ్మవారికి పుష్పాలతో అలంకరణ చేయడం ద్వారా ప్రకృతి సౌందర్యాన్ని దైవత్వంతో అనుసంధానం చేస్తూ భక్తులు తమ భక్తిశ్రద్ధలను చాటుకుంటారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



పుష్పాల సుగంధం, రంగులు ఆలయ వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా, ప్రశాంతంగా మార్చి భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారికి పుష్పాలతో అలంకరణ చేయడం వల్ల సర్వశుభాలు కలగాలని, కుటుంబాల్లో సుఖశాంతులు,ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, పట్టణ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11:30 లకు దివ్య కుంకుమ పూజ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, కుంకుమ పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దూడల శోభారాణి, లగిశెట్టి పద్మావతి, మారుపాక విజయ, గోరిగె సత్తెమ్మ,యెనగందుల రేణుక, చెరుకూరి మౌనిక, బండోజు సరళ, అయిత కళావతి, కల్పన, పొత్కనూరి మౌనిక , చెంచారపు మంజుల, బైరగోని సుజాత, పావని, చింతలక్ష్మి, భోగ రజిత,తార, ఉమా, విజయ,నిర్వాహకులు దూడల రమేష్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సెప్టెంబర్ 1వ తేది పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా సీపీఎస్ (CPS) రద్దు, పాత పెన్షన్ విధానం (OPS) పునరుద్ధరణ గురించి TGEJAC (తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ) పిలుపు మేరకు భోజన విరామ సమయంలో పాలకుర్తి తహశీల్దారు కార్యాలయం ముందు వివిధ శాఖల ఉద్యోగులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో,నిరసన తెలిపారు. ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని నినాదాలు చేస్తూ తమ ఐక్యతను చాటారు. ఉద్యోగులకు నష్టం చేకూర్చే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (CPS) ను తక్షణమే రద్దు చేసి, అందరికీ భద్రతనిచ్చే పాత పెన్షన్ విధానాన్ని (OPS) తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీఎన్జీవో పాలకుర్తి యూనిట్ అధ్యక్షులు బక్క మహేష్, పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం అధ్యక్షులు రొండ్ల శ్రీనివాస్, రెడ్డి,TSCPSEU మండల అధ్యక్షులు శ్రీనివాస్, పాల్గొన్నారు.

## రేషన్ కార్డు సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ మహేందర్ నాయక్**

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి మండలం గుడికుంట తండా గ్రామ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ స్మార్ట్ కార్డు పంపిణి కార్యక్రమం గ్రామ స్థానిక సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వారు మాట్లాడ్తూ రేషన్ స్మార్ట్ కార్డు సేవలను గుడికుంట తండా గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, సర్పంచ్ బానోత్ యాకుబ్ నాయక్,బానోత్ వీరన్న నాయక్, ఉప సర్పంచ్,ఓరుగంటి సతీష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి బానోత్ భోజ్యగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళాలు,యువజన నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





## మాజీ సర్పంచ్ కృష్ణమూర్తిని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలో అనారోగ్య కారణాలతో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ శ్రీ కృష్ణమూర్తి ని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా కృష్ణమూర్తి అయ్య గారి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన చికిత్సను క్రమం తప్పకుండా కొనసాగించాలని సూచించారు. ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోగు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పులి గణేష్ గౌడ్, కమ్మగాని నాగన్న గౌడ్, గడ్డం యాక సోమయ్య, ఎండి. మదార్, పన్నీర్ వెంకన్న, పెనుగొండ రమేష్, మార శ్రీనివాస్, పాల్గొన్నారు.



# ప్రజా ఆరోగ్యమే లక్ష్యం

## కిడ్నీ వ్యాధులపై ఉచిత వైద్య పరీక్షలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** అంజలి కిడ్నీ కేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడు ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.కిడ్నీ వ్యాధులు ప్రారంభ దశలో గుర్తించకపోతే తీవ్ర ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున, గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో పరీక్షలు నిర్వహించడం ఎంతో కీలకమని ఈ సందర్భంగా తెలిపారు. ఖరీదైన వైద్య పరీక్షలు చేయించుకోలేని పేద, సామాన్య ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు అందించడం ద్వారా వారికి ఆరోగ్య భరోసా కల్పించారు. "ప్రజలకు అవసరమైన సమయంలో వైద్య సేవలు అందించడమే నిజమైన ప్రజాసేవ. పేద కుటుంబాలు ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బంది పడకూడదన్నదే మా లక్ష్యం అని సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ పేర్కొన్నారు.గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిండ్ల కవితా శోభన్ బాబు, కమ్మగాని సుధాకర్ గౌడ్, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, గ్రామ కార్యదర్శి ఆర్ . శ్రీనివాసరెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది పరంజ్యోతి, కమ్మగాని వెంకటేష్, పసులాది ప్రశాంత్, నాగులంచ మధు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341